





# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక


## ఏపీ హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

4




సంపుటి : 01 సంచిక : 04 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 23 గురువారం జనవరి 2025 | పేజీలు 8 వేల 4


## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

**ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ,జనవరి22

ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు

2

## తెలంగాణలో కొనసాగుతున్న

# పెట్టుబడుల వేట

- -రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు
- -ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
- -తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్,జనవరి22(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది . ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు.

## దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా

# తెలంగాణ పెవిలియన్

**తెలంగాణ మీన్స్ బిజినెస్‘ అనే థీమ్‌తో ఏర్పాటు**

దావోస్,జనవరి22(

):ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఈసారి తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతానికి భిన్నంగా ఈసారి ఇండియన్ గ్యాలరీలోనే అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్‘ అనే థీమ్‌తో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, నిపుణులను ఆకట్టుకుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అందుబాటులో ఉన్న నైపుణ్య వనరులు, తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటిచెప్పేలా ఈ పెవిలియన్‌ను అందంగా తీర్చిదిద్దారు. తెలంగాణలో నైపుణ్యాలకు కొదవ లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఇచ్చిన ప్రాధాన్యాన్ని చాటుకుంది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో దేశంలోనే మొట్ట మొదటగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 18 రంగాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన ప్రపంచ స్థాయి నైపుణ్యాలపై యువతకు శిక్షణను అందిస్తోంది. వీటితో పాటు ఐఎస్బీ, ఐఐటీ, నల్సార్ లాంటి ప్రముఖ విద్యా సంస్థలను ఈ జాబితాలో ప్రస్తావించారు.అభివృద్ధి నినాదాలతో తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ప్రదర్శించారు

2





## ఏడు పాయింట్లతో

# ఆప్ మేనిఫెస్టో

**బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్**

న్యూఢిల్లీ,జనవరి22

:ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి.

2

## అర్హులందరికీ

# రేషన్ కార్డు.. ఇందిరమ్మ ఇల్లు

**దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం- విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలను నమ్మొద్దు**

**కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ**




కరీంనగర్,జనవరి22(

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు

2

## ఇంకెన్నాళ్లు

# ఇలా దరఖాస్తుల జాతర

- -ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి
- -ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



సిద్దిపేట,జనవరి22( :

దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం

## కాళేశ్వరంపై కొనసాగిన

# విచారణ

**హాజరైన జలవనరుల అభివృద్ధి మాజీ చైర్మన్ ప్రకాశ్**



# అర్హులందరికీ రేషన్ కార్డు..ఇందిరమ్మ ఇల్లు

. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ క్రమంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నలభై వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని.. కానీ మేం అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు.నలభై లక్షల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నామని రాష్ట్ర ప్రజలకు మంత్రి చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యవసాయయోగ్యమైన భూములకి ఏడాదికి రూ.12 వేలు.. భూమిలేని రైతు కూలిలకి కూడా ఏడాదికి పన్నెండు వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తిచేసి తీరుతామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి కావాలసిన నిధులు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా ఇబ్బందులు పడే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలనేది మా ప్రభుత్వ పాలసీ అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చిందని దుయ్యబట్టారు. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. నారాయణపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నేపథ్యంలో రకరకాలుగా కొందరు మాట్లాడుతున్నారు.. ఈ సందర్భంగా జాబితాలో మీ పేర్లు లేవని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు.. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మకండని సూచించారు. ఎవ్వరు ఆందోళన చెందవద్దని.. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని.. ఈ సారి లిస్టులో పేర్లు రాని వారు మళ్లీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని మరోసారి బలంగా చెప్పారు.

# సినీ పరిశ్రమలో ఐటీ సోదాల కలకలం

### -తన ఒక్కడి ఇంటిపైనే జరగడంలేదన్న దిల్‌రాజు

హైదరాబాద్,జనవరి22(ఆర్ఎన్ఎ): నగరంలోని పలువురు సినీ ప్రముఖుల ఇళ్లపై జరుగుతున్న ఆదాయ పన్నుశాఖ దాడులపై నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపైనే జరగడం లేదని అన్నారు. ఇండస్ట్రీ మొత్తం మీద ఐటీ సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాకు అభివాదం చేస్తూ పై వ్యాఖ్యలు చేశారు. రెండో రోజు కూడా సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దిల్ రాజు నివాసాలు, కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు జరుగు తున్నాయి. నిర్మాణ సంస్థల ఆదాయం, పన్ను చెల్లింపు మధ్య తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పలు సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లను కూడా ఐటీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేశాకే సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 55 బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. సంక్రాంతికి భారీ బ్జడెట్‌తో సినిమాలు తెరకెక్కించిన నేపథ్యంలో దిల్ రాజు నివాసంలో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. గేమ్‌ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాల నిర్మాణానికి భారీగా వెచ్చించినట్లు చెబుతున్నారు. ఈ రెండు చిత్రాల కలెక్షన్ల నేపథ్యంలో తనిఖీలకు ప్రాధాన్యం సంతరించుకొంది.

# ప్రయాగ్‌రాజ్‌లో యూపి కేబినేట్ భేటీ

### -కుంభమేళాలో స్నానం ఆచరించిన సిఎం యోగి

### -గంగాస్నానంలో పాల్గొన్న 54మంది మంత్రులు

ప్రయాగ్‌రాజ్,జనవరి22( ):

కుంభమేళాలో ఆసక్తికరమైన సన్నివేశం అందరిని ఆకట్టుకుంది. యూపీ కేబినెట్ మొత్తం ఒకేసారి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించింది. సీఎం యోగితో పాటు డిప్యూటీ సీఎం బ్రిజేష్ పాఠక్ , కేశవ్‌ప్రసాద్ మౌర్య , ఇతర మంత్రులు గంగానదిలో స్నాన్నం చేశారు. 54 మంది మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గంగానదికి హారతి ఇచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ కేబినెట్ కీలక భేటీ జరిగింది, ఇందులో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గం మొత్తం మహాకుంభానికి వెళ్లి సంగం బ్యాంకుల్లో స్నానం చేసింది. తన మంత్రులతో కలిసి ప్రయాగ్‌రాజ్‌లోని వలస పక్షులకు ముఖ్యమంత్రి యోగి ఆహారం ఇచ్చారు . ప్రయాగ్‌రాజ్-చిత్రకూట్ అభివృద్ధి ప్రాంతంతో పాటు వారణాసిలో కూడా నీతి ఆయోగ్ సహాయంతో అభివృద్ధి చేస్తామని సీఎం యోగి చెప్పారు.ప్రయాగ్‌రాజ్‌లో యోగి కేబినెట్ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గంగానదిపై ఆరు లేన్ల వంతెన నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రయాగ్‌రాజ్-చిత్రకూట్ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రయాగ్‌రాజ్ పరిసర ప్రాంతాలకు స్థిరమైన అభివృద్ధిని సృష్టించడానికి రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సిఎం యోగి తెలిపారు. గంగా ఎక్స్‌ప్రెస్ వే దాని మౌలిక సదుపాయాల కోసం విస్తరించడం జరుగుతుందన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్ వే ప్రయాగ్‌రాజ్ నుండి మిర్జాపూర్ మీదుగా భాదోహికి కాశీ, చందౌలీ మీదుగా కలుపుతుంది. ఘాజీపూర్ వద్ద పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేకి కలుపుతుంది. వారణాసి ,చందౌలీ నుండి ఈ గంగా ఎక్స్‌ప్రెస్ వే సోన్‌భద్రను జాతీయ రహదారికి కలుపుతుంది. ప్రయాగ్‌రాజ్, వారణాసి , ఆగ్రా మునిసిపల్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా ఆరు జిల్లాలను కలిపే ఈ రహదారి అభివృద్ధిలో పాలు పంచుకుంటున్నట్లు సీఎం తెలిపారు. గత వారం రోజుల్లో 9.25 కోట్ల మంది భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సీఎం యోగి తెలిపారు. ప్రయాగ్‌రాజ్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగ్‌రాజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం బాండ్లను జారీ చేస్తుంది. ఏకంగా కేజీఎంయూ కేంద్రాన్ని మెడికల్ కాలేజీగా ఏర్పాటు చేయాలని యూపీ కేబినెట్ నిర్ణయించింది. మూడు జిల్లాలు, హత్రాస్, కాస్గంజ్, బాగ్‌పత్‌లలో మూడు కొత్త వైద్య కళాశాలలు స్థాపనకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే 62 ఐటీఐలు, 5 ఇన్నోవేషన్, ఇన్వెన్షన్, ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. తొలిసారిగా కేబినెట్ అంతా మహాకుంభ్‌కు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన విధానాలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రయాగ్‌రాజ్‌కు సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. ఉత్తరప్రదేశ్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ అండ్ ఎంఎ÷-లాయ్‌మెంట్ పాలసీ 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది పునరుద్ధరించడంతో పాటు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు కొత్త ప్రోత్సాహకాలను సీఎం యోగి ప్రకటించారు.

## దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా

# తెలంగాణ పెవిలియన్

. దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ నగరానికి ఉన్న ప్రత్యేకతలు, ఆకర్షణలను కళ్లకు కట్టించేలా బ్యాక్ గ్రౌండ్ వాల్ పోస్టర్లను అమర్చారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల సమాచారాన్ని ఈ పెవిలియన్‌లో పొందుపరిచారు. దేశంలోనే మూడో అతి పెద్ద మెట్రో నెట్ వర్క్, ఎయిర్ పోర్ట్ వరకు మెట్రో విస్తరణ, దేశ విదేశీ ప్రయాణీకులకు అనువైన అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు కొత్తగా తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డుతో మెరుగైన రవాణా సదుపాయాలను ఇందులో ప్రస్తావించారు. తెలంగాణలో పెట్టుబడులకు ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల విధానాలను ఇందులో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన చిన్న, మధ్యతరహా పరిశ్రమల విధానంతో పాటు, ఎలక్ట్రిక్ వెహికల్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఇంధన రంగాల అభివృద్ధికి ప్రోత్సహకాలతో పాటు పరిశ్రమలకు అవసరమైన అనుమతులకు సులభమైన సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ఇందులో ప్రస్తావించారు. దేశంలోనే ఉన్నత జీవన ప్రమాణాలు అందుబాటులో ఉన్న అత్యంత నివాసయోగ్యమైన నగరం హైదరాబాద్. చారిత్రకంగా సాంస్కృతికంగా వారసత్వంగా హైదరాబాద్ సిటీకి ప్రాధాన్యతలు, ఇక్కడి కళా సంపదను ప్రచారం చేయటంతో పాటు గ్రేటర్ సిటీ అభివృద్ధికి ఉన్న భవిష్యత్తు లక్ష్యాలను ఇందులో విశ్లేషించారు. భద్రతతో పాటు తక్కువ జీవన వ్యయం ఉన్న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ పెట్టుబడులకు గమ్య స్థానంగా నిలిచింది. హైదరాబాద్ నగరం ఏర్పడినప్పటి నుంచి ఎదిగిన తీరును చార్మినార్‌తో పాటు సికింద్రాబాద్ క్లాక్ టవర్, హైటెక్ సిటీ.. అధునాతన ఫ్యూచర్ సిటీ నమూనాను తలపించే వాల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యానికి అనుగుణంగా ఫ్యూచర్ సిటీ 14 వేల ఎకరాల్లో విస్తరిస్తుందని, అందులో 6000 ఎకరాల్లో అటవీ పరిరక్షణ ఎకో జోన్ ఉంటుందని.. ఇది దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని భవిష్యత్తు విజన్‌ను ఇందులో పొందుపరిచారు. ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ టూరిజం, మరియు ఎకో-టూరిజం వంటి ప్రత్యేక జోన్లతో 'వర్క్, లైవ్, లెర్న్, ప్లే' కాన్సెప్ట్ పై ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందని, 13 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామని, వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు.

# నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

.

లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు.

# ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి. పన్నుల ద్వారా వచ్చే సొమ్మును విద్యతో పాటు ద్రవ్యోల్బణం నుంచి మధ్యతరగతి వారిని కాపాడేందుకు తాము వినియోగిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలను తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను పెంచినట్లు గుర్తుచేశారు. ఆమ్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఢిల్లీ సీఎం అతిషి సైతం పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో బీజేపీ నేతలు రౌడీయిజం చేస్తున్నారంటూ అతిషి ఫైర్ అయ్యారు. ఇదిలా ఉండగా ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. 70 స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరిగింది. అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్టు బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

హైదరాబాద్,జనవరి22 ):

కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. దీనిలో భాగంగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్‌ను కమిషన్ ప్రశ్నించింది. కమిషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అఫిడవిట్ సమర్పించినట్లు వి.ప్రకాశ్ తెలిపారు. ఎవరి మద్దతూ అవసరం లేదని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ఆయనకు బదులిచ్చారు. రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా పని చేస్తామని చెప్పారు. తమ ముందు ఎవరూ రాజకీయ ఉపన్యాసాలు చేయవద్దన్నారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు ప్రకాశ్ తెలిపారు. స్థిరీకరణకూ ఎక్కువ నీరు అవసరం కాబట్టి చేపట్టారన్నారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా అని కమిషన్ ప్రశ్నించింది. విశ్రాంత ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ప్రకాశ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫారసును ప్రభుత్వం గౌరవించిందని చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకునే కాళేశ్వరం నిర్మించారన్నారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత

### -అడ్డుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్,జనవరి22(

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హల్ చల్ చేశారు. జీహెచ్ఎంసీ చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ఎమ్మెల్యే అడ్డుకున్నారు. చింతల్ బస్తిలో పలు నిర్మాణాలను అక్రమాలుగా జీహెచ్ఎంసీ గుర్తించింది. అయితే తనకు సమాచారం ఇవ్వకుండా ఎలా చర్యలు తీసుకుంటారని దానం మండిపడ్డారు. కూల్చివేతల ఆపకుంటే జేసీబీ ముందు కూర్చుంటానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌పై, టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యే కూల్చివేతలను అడ్డుకోవడంతో దానం వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిఎం వచ్చే వరకు కూల్చివేతలు ఆపాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు. నోటీసులు లేకుండా ఎలా కూల్చివేతలు చేస్తారు. కూల్చివేతలు ఆపకపోతే లాండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేస్తా. ఎక్కడినుంచో బతకడానికి వచ్చి మమ్మల్ని బతకనివ్వరా? కూల్చివేతల ఆపకపోతే బండి ముందు కూర్చుంటా. నా వెంట వస్తే 100 అక్రమ కట్టడాలు చూపిస్తా.. ముందు అవి కూలకొట్టండి. సీఎం సిటీకి వచ్చిన తర్వాత మాట్లాడతా రెండు రోజులు కూల్చివేతలు ఆపండి' స్టాం÷-రగ్‌గా వార్నింగ్ ఇవ్వడం ఇప్పుడు సంచలనంగా మారింది.

# సంపాదకీయం

బుధవారం 22-1-2025

## ట్రంపరితనంతో...లాభమెంత..నష్టమెంత?

ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామింది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్-1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది. కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ- జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బల్లెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి. అవి మనకు ఉపయోగమా కాదా అన్నది ముఖ్యం కాదు. అక్కడి చట్టాలు, పరిస్థితులకు అనుగుణంగా మనం నడుచుకోగలమా లేదా అన్నదే ముఖ్యం.

## ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి

**70 ఎకరాల్లో అడవి సృష్టించి.. జీవరాశులకు ఆవాసం..**

**గవర్నర్ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన దుశ్చర్ల సత్యనారాయణ**

సూర్యపేట,జనవరి22

సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురానికి చెందిన దుశ్చర్ల సత్యనారాయణకు ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి. బ్యాంక్‌లో వివిధ హోదాల్లో పనిచేసిన దుశ్చర్ల సత్యనారాయణ.. ప్రకృతిపై ఉన్న ప్రేమతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యపై జల సాధన పేరుతో ఉద్యమించిన దుశ్చర్ల సత్యనారాయణ.. వారసత్వంగా తనకు వచ్చిన 70 ఎకరాల భూమిని ఆరు దశాబ్దాలు శ్రమించి అడవిని సృష్టించాడు. మూగ జీవాలకు ఆవాసంగా.. జీవరాశులకు ఆహారం, నీళ్లు అందించేలా అడవిగా మార్చాడు. ఐదెకరాల్లో పక్షులు, జంతువులకు ఉపయోగపడే పంటలను సాగుచేశారు. భూగర్భ జలాల పెంపు, జంతువులు, పక్షుల తాగునీటికి 7 ప్రాంతాల్లో కుంటలు తవ్వించారు. కొన్ని చోట్ల బోర్లు వేయించారు. అడవిల్లో మాదిరిగా ఉండే పలు రకాల పక్షులు, జంతువులకు ఆవాసంగా ఈ అడవిని మార్చి జీవ వైవిధ్యానికి జీవం పోస్తూ పర్యావరణ వేత్తగా అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రకృతిని కాపాడుతూ 70 ఎకరాల్లో అడవిని సృష్టించిన పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణకు అనేక అవార్డులు వరించాయి. ఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో నాలుగో నది ఉత్సవంలో పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణపై "ఇండియాస్ గ్రీన్‌హార్ట్ దుశర్ల సత్యనారాయణ" అనే డాక్యుమెంటరీ ప్రదర్శించారు. తాజాగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురిని రాజ్‌భవన్ వర్గాలు ఎంపిక చేశాయి. వారిలో సత్యనారాయణ ఒకరు. ఈ నెల 26న రాజ్‌భవన్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవనంలో దుశర్ల సత్యనారాయణకు తెలంగాణ గవర్నర్-2024 అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌తో పాటు రూ.2లక్షల నగదును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అందజేస్తారు. ఈ సందర్భంగా దుశ్చర్ల సత్య నారాయణ మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపికతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## అలెగ్జాండ్రిన్ చిలుకలను అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

హైదరాబాద్,జనవరి22

నగరంలోని పాతబస్తీలో మహ్మద్ ఫారూఖ్ అనే వ్యక్తి ఏకంగా 110 అలెగ్జాండ్రిన్ చిలుకలను అమ్ముతూ పట్టుబడ్డాడు. ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితుల్లో ఈ చిలుకలు చాలావరకు తగ్గిపోయాయి. అరుదుగా కనపడుతుంటాయి. ఇక హైదరాబాద్ వంటి నగరాల్లో అయితే కొన్ని ప్రాంతాల్లో తప్ప ఆసలు కనపడడం లేదు. ఈ క్రమంలోనే పాతబస్తీలో మహ్మద్ ఫారూఖ్ అనే వ్యక్తి ఏకంగా 110 అలెగ్జాండ్రిన్ చిలుకలను అమ్మడం తీవ్ర కలకలం రేపింది. సమాచారం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ఫారూఖ్ ని పట్టుకొని అటవీ అధికారులకు అప్పగించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 110 అలెగ్జాండ్రిన్ చిలుకలను అటవీ అధికారులు జూపార్కుకు తరలించారు. ఈ ఘటనపై తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(పీసీసీఎఫ్) ఆర్ఎం డోబ్రియల్ మాట్లాడుతూ.. అలెగ్జాండ్రిన్ చిలుకలను అక్రమంగా అమ్ముతున్న మహ్మద్ ఫారూఖ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు. వన్యప్రాణి చట్టం ప్రకారం చిలుకలను వేటాడటం నేరం అని హెచ్చరించారు.

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

### - ట్రంప్ నిర్ణయంపై పలు రాష్ట్రాలు వ్యతిరేకం

### -ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రాష్ట్రాలు

వాషింగ్టన్,జనవరి22

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఇందులో పౌరసత్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఆ దేశ జనాభాలో సుమారు 50 లక్షల (1.47 శాతం) మంది భారతీయులున్నారు. వీరిలో మూడోవంతు మంది అమెరికాలో పుట్టినవారే. మిగిలిన వారంతా వలసదారులు. న్యాయపరంగా ఎలాంటి అవరోధం లేకపోతే.. సంతకం చేసిన 30 రోజుల్లో ఈ ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

## డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌ల నిర్వీర్యం

### సిబ్బందికి లే ఆఫ్ ఇస్తూ తాజా ఉత్తర్వులు

వాషింగ్టన్,జనవరి22( ):

అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు. వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోతపై నూతన అధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే, తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందనేదానిపై ఇంకా స్పష్టత లేదు.

## సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడి నేరాలు

### రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ క్షమాభిక్ష

### ట్రంప్ మరో దుందుడుకు నిర్ణయం

వాషింగ్టన్,జనవరి22

అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్ వరుసగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేస్తున్నారు. అలాగే పలు కేసుల్లో దోషులను విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడు రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ ను క్షమించారు. ఇంటర్నెట్ వేదికగా విస్తృతస్థాయిలో నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారన్న అభియోగాలపై అమెరికా న్యాయస్థానం రాస్ విలియంకు 2015లో జీవితఖైదు విధించింది. సిల్క్‌రోడ్ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసి.. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కంప్యూటర్ హ్యాకింగ్‌కు పాల్పడ్డారని విలియంపై అభియోగాలు నమోదుకాగా.. 2013లో ఎఫ్‌బీఐ ఆ వెబ్‌సైట్‌ను మూసివేసింది. 'అతడొక డ్రగ్ డీలర్. ప్రజల వ్యసనాల నుంచి లబ్ధిపొందాడు. ఆరుగురు ప్రాణాలు పోవడానికి కారకుడయ్యాడు' అని జీవితఖైదు శిక్ష వేసిన సందర్భంగా మాన్‌హటన్ అటార్నీ పేర్కొన్నారు. కాగా.. తాను అధికారంలోకి వస్తే రాస్ విలియంకు క్షమాభిక్ష పెడతానని గత మే నెలలో ట్రంప్ హామీ ఇచ్చారు. అతడు ఇప్పటికే 11 సంవత్సరాల శిక్ష అనుభవించాడని వ్యాఖ్యానించారు. అతడికి విధించిన శిక్ష హాస్యాస్పదమంటూ తాజాగా అభివర్ణించారు. చర్చిలు, పాఠశాలల్లో అక్రమ వలసదారులు ఉంటే అరెస్టు చేయకూడదనే గత నిబంధనను తాజాగా ట్రంప్ (÷ుసబీపూ) ప్రభుత్వం తొలగించింది. దాంతో ఇకపై పాఠశాలలు, చర్చిలలోనూ అక్రమ వలసదారుల అరెస్టుకు వీలు కలుగుతుంది. ఈ తొలగింపు వల్ల ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు అరెస్టులను వేగవంతం చేసేందుకు అనుమతి లభించినట్లయింది. హంతకులు, రేపిస్టులను పట్టుకోవడానికి తాజా ఉత్తర్వులు దోహదపడతాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ఈ నిర్ణయాన్ని సమర్థించింది.

## హెచ్1బీ వీసాల విస్తరణపై భిన్నాభిప్రాయాలు

### -చట్టబద్ధమైన వలసలకు మస్క్, వివేక్ రామస్వామి మద్దతు

### -వ్యతిరేకిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత నిక్కీ హేలీ

వాషింగ్టన్,జనవరి22

హెచ్1బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు. అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు అమెరికాకు వచ్చేందుకు హెచ్1బీ వీసా ఉపయోగ పడుతోందని ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్కీ హేలీ భిన్నమైన వాదనను వినిపించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన సమయంలో నిరుద్యోగిత రేటు 11 శాతం నుంచి 4 శాతానికి పడిపోయింది. విదేశీ ఉద్యోగులను కాకుండా పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది. కొత్త ఉద్యోగాల కోసం ప్రజలకు శిక్షణ ఇవ్వడం వల్ల వారు ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్స్ తయారీలో రాణిస్తున్నారు. సాంకేతిక రంగాన్ని బలోపేతం చేయాలని భావిస్తే ముందు విద్యారంగంపై దృష్టిసారించాలి. అంతేకానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని స్పష్టంగా తన అభిప్రాయాన్ని వినిపించారు.ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలిగ్గా నియమించుకొనేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గం పలు నిబంధనల్లో మార్పులు చేసింది. దీంతోపాటు సులువుగా ఎఫ్-1 విద్యార్థి వీసాలను హెచ్-1బీ వీసాలుగా మార్చుకొనే అవకాశం కల్పించింది. ఇది లక్షల మంది భారతీయ వృత్తి నిపుణులకు ప్రయోజనం కల్పించనుంది. ఈ వీసా నాన్ ఇమిగ్రెంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీని సాయంతో నియమించుకుంటున్నాయి. ముఖ్యంగా భారత్, చైనా దేశాలు ఈ వీసా నుంచి చాలా ప్రయోజనం పొందుతున్నాయి.





# మీర్ పేట్‌లో కిరాతకం....

## భార్యను హత్య చేసి కుక్కర్‌లో ఉడక పెట్టిన భర్త..

మీర్ పేట్, సూర్య టుడే : మీర్ పేట్ ట్ లో దారుణం జరిగింది ఓ భర్త. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను దారుణంగా హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ముక్కలుగా చేసి కుక్కర్‌లో వేసి ఉడక పెట్టాడు. ఆపై ఆ ముక్కలను చెరువులో పడేశాడు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. హత్య చేసిన అనంతరం డెడ్ బాడీ ముక్కలుగా చేసి కుక్కర్‌లో వేసి ఉడక పెట్టాడు. ఆపై ఆ ముక్కలను చెరువులో పడేశాడు. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి(మాజీ ఆర్మీ) వృత్తి రీత్యా డి ఆర్ డి ఓ లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ.. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో కలిసి నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. సాఫీగా సాగిపోతున్న వీరి సంసారంలోకి అనుమానం అనే భూతం వచ్చింది. దీంతో గురుమూర్తి భార్య వెంకట మాధవిని అనుమానించేవాడు. ఇదే విషయమై దంపతుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చెలరేగింది. దీంతో ఆగ్రహానికి లోనైనా గురుమూర్తి భార్యను అతి కిరాతకంగా హత్య చేశాడు. అనంతరం భార్య మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కట్ చేశాడు. కమర్షియల్ సిలిండర్ తీసుకొని వచ్చి ఆ ముక్కలను ఉడకబెట్టాడు. అనంతరం ఆ మొక్కలను ఎండబెట్టి రోకలితో పొడిగా మార్చాడు. ఆ విధంగా మృతదేహం పొడిని బకెట్‌లో తీసుకువెళ్లి జిల్లెలగూడ చెరువులో కలిపివేశాడు. ఈనెల 13వ తేదీ మాధవి మిస్సింగ్ అయినట్టు మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు సమయంలో తనకు ఏం తెలియదన్నట్టుగా అత్తమామలతో కలిసి మీర్ పేట్ పీఎస్‌కు మృతురాలి భర్త కూడా వెళ్లాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాధవి కోసం గాలింపు చర్యలు చేస్తున్న సమయంలో.. గురుమూర్తిపై పోలీసులకు అనుమానం వచ్చింది.. దీంతో గురుమూర్తిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు మృతదేహం పొడి కోసం చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ముక్కలతో పాటు బాడీ మొత్తాన్ని పొడిగా మార్చడం వల్ల ఆనవాళ్లు దొరకలేదు. పోలీసులు గురుమూర్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సీఐ రాఘవేందర్ రెడ్డి

ఆదిభట్ల, సూర్య న్యూస్ టుడే జనవరి 22

ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ (ఆల్ ఇన్ వన్ స్టడీ) ను శిగ విజయలక్ష్మి వీరస్వామి గౌడ్ ల కుమారుడైన భారత్వాజ్ గౌడు జన్మదిన సందర్భంగా 50 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ లను అదిబట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే కొంగరకలాన్ లో స్కూల్లో తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన శిగ వీరస్వామి గౌడ్ ను కుమారుడైన శిగ భరాత్వాజ్ గౌడు అమెరికాలో ఎమ్మెస్ చేస్తున్న మన స్కూల్ విద్యార్థులకు సహాయం చేయడం నిజంగా అభినందననియం అని తెలిపారు. ఈ కార్యక్రమం శిగ వీరస్వామి గౌడ్ కొంగర కాలన్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామీణుల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**- శిబిరాన్ని ప్రారంభించిన షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్.**



షాద్ నగర్, సూర్య న్యూస్ టుడే జనవరి 22

ఆరుగాలం కష్టపడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న గ్రామీణ ప్రజల ఆరోగ్యాలను సంరక్షించేందుకు సామాజికంగా నాయకులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కేశంపేట మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ యువనేత వై రవీందర్ యాదవ్ అన్నారు. కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాన్ని తమ పార్టీ నాయకులు ఎంతో ఉదారంగా ఏర్పాటు చేయడం విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ జగదీశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురలీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, నాయకులు యారం శేఖర్ రెడ్డి, జమాల్ ఖాన్, మల్లేష్ యాదవ్, భూపాల్ రెడ్డి, వెంకటేష్, రాము, మురళీ, బీరప్ప, ఆంజనేయులు, జగన్మోహన్ రెడ్డి, అసిఫ్, దశరథ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

ఏపీ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు అడిషనల్ జడ్జిలను నియమించారు. ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర లా అండ్ జస్టిస్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అవధానం హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు ఏపీ హైకోర్టు అడిషనల్ జడ్జిలుగా రెండేళ్ల పాటు కొనసాగుతారు. వీరిద్దరినీ అదనపు జడ్జిలుగా నియమించాలన్న ప్రతిపాదనకు జనవరి 11న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజయం ఆమోదం తెలిపింది

# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మంత్రాలయ వేద విద్యార్థుల మృతి

మంత్రాలయం,జనవరి22(న్యూఢిల్లీ,జనవరి22 సూర్య టుడే

కర్ణాటకలో రోడ్డు ప్రమాదం జరిగింది. కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన విద్యార్థుల వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. మంగళవారం రాత్రి మంత్రాలయం నుంచి వేదపాఠశాల విద్యార్థులు కర్ణాటకలోని హంపి క్షేత్రానికి బయల్దేరారు. అక్కడ నరహరి తీర్థుల ఆరాధనకు 14 మంది విద్యార్థులతో వాహనం బయల్దేరింది. ఈ క్రమంలో సింధనూరు సమీపంలో వాహనం బోల్తాపడింది. డ్రైవర్ శివ, ముగ్గురు విద్యార్థులు అభిలాష, హైవదన, సుజేంద్ర అక్కడికక్కడే మృతిచెందారు. మరికొందరు విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సింధనూరు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదం వార్త దిగ్భాం÷-రతిని, తీవ్ర ఆవేదనను కలిగించిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతి చెందిన వేద విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. కర్ణాటక రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని చెప్పారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కర్ణాటకలో రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతిపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

# యూజర్లకు ఎయిర్‌టెల్ షాక్

## -రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి డేటా తొలగింపు

న్యూఢిల్లీ,జనవరి22 సూర్య టుడే

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ యూజర్లకు షాకిచ్చింది. ఇప్పటికే అందిస్తున్న రెండు రీఛార్జి ఎ÷-లాన్లపై ఇచ్చే డేటాను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌టెల్ రూ.509 ఎ÷-లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రీఛార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఇక రూ.1,999 రీఛార్జి ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్ 365 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రెండు రీఛార్జి ప్లాన్లపై ఇంతకు ముందు డేటా కూడా అందించేది. తాజాగా ఆ సదుపాయాన్ని తొలగించింది. త్వరలోనే జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని తెలుస్తోంది. అది అందిస్తున్న రూ.479, రూ.1999 ఎ÷-లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని ఓ టిప్‌స్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్సెమ్మెస్‌తో పాటు డేటా కలగలిపిన ఎ÷-లాన్‌లు అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అవసరం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ఎ÷-లాన్లు తీసుకురావాలని ఆయా కంపెనీలను టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) తాజాగా ఆదేశించింది. స్పెషల్ టారిఫ్ వోచర్లు తీసుకురావాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌టెల్ తన రెండు రీఛార్జి ఎ÷-లాన్లలో డేటాను తొలగించింది. త్వరలో జియో కూడా ఇదే బాటలో పయనించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# కేరళలో భారీగా స్పిరిట్ స్వాధీనం

## -ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తిరువనంతపురం,జనవరి22( సూర్య టుడే

కేరళ మలప్పురంలోని కోలప్పురంలో భారీగా స్పిరిట్ పట్టుకున్నారు. 20,000 లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పాలక్కాడ్ జిల్లా పోలీసు చీఫ్ డ్యాన్స్ స్క్వాడ్, తిరురంగడి పోలీసులు సంయుక్తంగా స్పిరిట్‌ను అరెస్టు చేసినట్లు సమాచారం. కర్ణాటక నుండి ఎర్నాకుళం వరకు స్పిరిట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పాలక్కాడ్ నుండి ఒక పోలీసు బృందం లారీని వెంబడించి, స్పిరిట్‌ను కోలప్పురం వద్ద స్వాధీనం చేసుకున్నారు. స్పిరిట్‌ను డబ్బాల్లో తరలిస్తున్నారు. స్పిరిట్ పై చెత్త సంచులు, టార్పాలిన్‌తో కప్పబడి ఉంది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులోని మీనాక్షిపురంకు చెందిన మోయితీన్, పొల్లాచ్చికి చెందిన అన్నళకన్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు అవుతాయి,

## -మున్సిపాలిటీ చైర్మన్ స్రవంతి

ఇబ్రహీంపట్నం, జనవరి 22(సూర్య టుడే) :

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 22వ వార్డు లో సభ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతిచందు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తారని, అలాగే లిస్ట్ లో పేరు లేని వారు కొత్త అప్లికేషన్స్ చేసుకోవాలి ప్రతి ఒక్క అర్హులైన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందజేస్తుందని చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ సాగర్, ఏసీపీ రాజు, వార్డు ఆఫీసర్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్, వేణు, ఇంద్రమ్మ ఇల్లు కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్హులను గుర్తించి పథకాలు ఇవ్వాలి

## -:మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి

ఆత్మకూర్ (ఎం)జనవరి 22(

పల్లెర్ల గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ అధికారులు ఏర్పాటు చేశారు%అ%మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామసభ లో అసలైన అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ఇవ్వాలి గత ప్రజాపాలనలో నమోదు చేసుకున్న వారి పేర్లు రాకుండా అనర్హుల పేర్లు వచ్చాయి ప్రతీసారి ప్రజపాలన కులగణనసర్వే గ్రామసభల లో అర్హులు దరఖాస్తు పెట్టుకున్న అర్హులను గుర్తించి పారదర్శకంగా పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి,మంగ శ్రీను మేడి బాలకిష్టయ్య, మదర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఆర్గనైజర్ మీడియా సెక్రెటరీ దర్శన్ గౌడ్ కు యాదాద్రి గ్రాండ్ హోటలలో ఘనంగా సన్మానం

**-షాద్ నగర్ తూర్పు రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షులు తులసి రామ్ రాథోడ్.**

షాద్ నగర్, సూర్య న్యూస్ టుడే ప్రతినిధి జనవరి 22


షాద్ నగర్ గ్రేడ్-1 గ్రంథాలయంలో షాద్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అల్వాల దర్శన్ గౌడ్ ను గ్రంథాలయ కమిటీలో ఆర్గనైజర్, మీడియా సెక్రెటరీగా నియమించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అధికారులకు అభినందన లు తెలియజేసిన షాద్ నగర్ తూర్పు రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షులు తులసి రామ్ రాథోడ్ ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. జర్నలిజంలో, సమాజంలో తోటి వారిని గౌరవించడంలో, యువతకు మంచి సూచనలు ఇస్తూ పదవి బాధ్యతలు అప్పజెప్పడం ఎంతో సంతోషమని తులసి రామ్ రాథోడ్ అన్నారు. యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో షాద్ నగర్ యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో నడికుడ రేణుకేష్ యాదవ్,షాద్ నగర్ ఎన్ ఆర్ వై యువసేన ఆధ్వర్యంలో కె నాగరాజు,రంగారెడ్డి జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన ఎన్. అశోక్ యాదవ్. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత నాడికుడ రఘునాథ్ యాదవ్, పి. వెంకటేష్ గౌడ్, నరేందర్, సురేందర్ రెడ్డి, చీపిరి వెంకటేష్ యాదవ్, రంగాపూర్ సుదర్శన్ గౌడ్, దేవేందర్ గౌడ్, తులసి రామ్ రాథోడ్, గంగాధర్ గౌడ్, అశోక్ యాదవ్, కె నాగరాజు, తదితర నాయకులు యువకులు పాల్గొన్నారు



# నియోజకవర్గ ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

## -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





ఇబ్రహీంపట్నం, సూర్య న్యూస్ టుడే జనవరి 22 ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా బుధవారం అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిధులుగా హాజరై ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతర ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫి వంటి పథకాలను అమలు చేసిన ఘనత ప్రజాప్రభుత్వానికే దక్కిందన్నారు. అంతేకాకుండా గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని పేదవాళ్ళకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ. 12 వేలు, భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12 వేలు అందజేస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని తెలియజేశారు. జాబితాలో పేర్లు లేనివారు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మళ్ళీ గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, సామాజిక భవనాలు నిర్మిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి భూమిలేని పేరు పేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత సంబంధిత అధికారులే బాధ్యతగా తీసుకోవాలని, ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నంలో ఒక రేషన్ కార్డు గానీ, పేదవాడికి ఇండ్ల స్థలం గాని, ఇల్లు గాని నిర్మించిన దాఖలాలు లేవన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రజాపాలన లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మండల రెవిన్యూ అధికారి సుదర్శన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీవాణి, మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్, ఎంఆర్ఆర్ యువసేన ప్రెసిడెంట్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ సర్పంచులు, గ్రామ కార్యదర్శి సూరిబాబు, విద్యుత్ ఏఈ నరేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాల కూల్చివేత

## -అడ్డుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్,జనవరి22(సూర్యటూడే):



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హల్ చల్ చేశారు. జీహెచ్ఎంసీ చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ఎమ్మెల్యే అడ్డుకున్నారు. చింతల్ బస్తిలో పలు నిర్మాణాలను అక్రమాలుగా జీహెచ్ఎంసీ గుర్తించింది. అయితే తనకు సమాచారం ఇవ్వకుండా ఎలా చర్యలు తీసుకుంటారని దానం మండిపడ్డారు. కూల్చివేతల ఆపకుంటే జేసీబీ ముందు కూర్చుంటానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్పై, టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యే కూల్చివేతలను అడ్డుకోవడంతో దానం వీడియో ప్రస్తుతం సోషల్ విరీడియాలో వైరల్గా మారింది. సిఎం వచ్చే వరకు కూల్చివేతలు ఆపాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ వార్నింగ్ ఇచ్చారు. నోటీసులు లేకుండా ఎలా కూల్చివేతలు చేస్తారు. కూల్చివేతలు ఆపకపోతే లాండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేస్తా. ఎక్కడినుంచో బతకడానికి వచ్చి మమ్మల్ని బతకనివ్వరా? కూల్చివేతల ఆపకపోతే బండి ముందు కూర్చుంటా. నా వెంట వస్తే 100 అక్రమ కట్టడాలు చూపిస్తా.. ముందు అవి కూలకొట్టండి. సీఎం సిటీకి వచ్చిన తర్వాత మాట్లాడతా రెండు రోజులు కూల్చివేతలు ఆపండి' స్ట్రాంగ్గా వార్నింగ్ ఇవ్వడం ఇప్పుడు సంచలనంగా మారింది.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

**-సిపిఎం పార్టీని ఆదరించండి -సిపిఎం మండల కమిటీ సభ్యులు విప్లవ్ కుమార్**

**-అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి -శాఖ కార్యదర్శి పోలే శివ, గుడ్ల జంగయ్య**

యాచారం సూర్య న్యూస్ ( జనవరి 22):.



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించేది సిపిఎం పార్టీ అని సిపిఎం మండల కమిటీ సభ్యులు కంబాలపల్లి విప్లవ కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి పోలే శివ, గుడ్ల జంగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలో కొత్తపల్లి గ్రామంలో సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ కార్యకర్తలతో ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వ్యతిరేకంగా అవలంబిస్తున్నాయని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని వారు మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం నేతలు భరోసా ఇచ్చారు. సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై నిర్ణయాలు తీసుకున్న ఉద్యమాలకు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపురం శివ, కావలి మహేష్, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**ఇండ్ల స్థలాల కు వెంటనే సర్టిఫికెట్ ఇవ్వాలి**

**గ్రామసభలో మండల అధికారులకు వినతి పత్రం అందజేత**

**శాఖ కార్యదర్శి మస్కు మహేందర్, నరహరి**

యాచారం సూర్య న్యూస్ (జనవరి 22):. అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు , ఇంద్రమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం పార్టీ నేతలు అన్నారు. బుధవారం ప్రజాపాలన గ్రామసభలో మండల అధికారులు రవినాథ్, ఆర్ ఐ మురళికి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మస్కు మహేందర్, నరహరి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం.. ఇంద్రమ్మ ఇండ్లతో పాటు, 160 మంది కి ఇండ్ల స్థలాలకు సర్టిఫికెట్లు ఇచ్చి .. వాటికి ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు. గ్రామంలో 327 సర్వే నెంబర్ లో గల భూమిని ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సామర్ది జగన్, ప్రధాన కార్యదర్శి మస్కు రవీందర్, సలహాదారులు ఎం జె సంజీవ, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షుడు మస్కు రూపేందర్, సూదం రామకృష్ణ, నాగని రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ నాగని రాందాస్, గోపిక యాదగిరి, గంధం కలమ్మ, మస్కు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర లాడ్జిలో అనుమానస్పదంగా మహిళా శవం మృతి

**-కందివనం గ్రామానికి చెందిన శివలీలగా గుర్తింపు.**

షాద్ నగర్,సూర్య టుడే :



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన శివ లీల వయసు(35) షాద్ నగర్ లోని సంగమేశ్వర లాడ్జిలో మూడు రోజుల కిందట వచ్చిందని సంగమేశ్వర లాడ్జి వారు తెలిపారు. లాడ్జ్ వాళ్లకు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చి చూడగా బెడ్ పైన శవం కనిపించడంతో ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. కందివన గ్రామానికి చెందిన కుమార్ భార్య శివలీలగా గుర్తించారు. కుమారు అనే వ్యక్తి 12 నెల క్రితం యాక్సిడెంట్లో మరణించారని తెలిపారు. భర్త చనిపోయినప్పటినుండి శివలీల తండ్రి గ్రామమైన నర్సప్ప గూడ గ్రామంలో నివాసం ఉండేదని, శివలీలకు 12 ఏళ్ల కుమారుడు ఉన్నాడని తెలిపారు. శివ లీల తండ్రి గోల్కొండ అంజయ్య నర్సప్ప గూడకు చెందినవారుగా గుర్తించారు. పోలీస్ దర్యాప్తు కొనసాగుతుంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం

## -రెండవ రోజు గ్రామ సభలు విజయవంతం

## -సంక్షేమ పథకాల్లో ప్రజల నుండి అపురూప స్పందన



యాచారం సూర్య న్యూస్ ( జనవరి 22):.

ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తాసిల్దార్ అయ్యప్ప అన్నారు. బుధవారం రెండవ రోజు గ్రామ సభలు విజయవంతం కావడం విశేషం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడ్డ మల్లయ్య గూడెం, చింతుల్ల, చౌదర్పల్లి, గునుగల్, ధర్మన్నగూడ, యాచారం గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులతో గ్రామసభలు నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు షెడ్యూల్ ప్రకారం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# అర్హులైన వారందరికీ ఆరుగ్యారంటీల సంక్షేమ పథకాలు మంజూరు చేయిస్తాం

**-మంచాల మండల వ్యవసాయ. సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి.**




మంచాల,సూర్య న్యూస్ ప్రతినిధి (జనవరి 22)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఆరుట్ల,కాగజ్ ఘట్ గ్రామాలలో బుధవారం గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచాల మండల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అమలు జరిగేలా చూస్తామని అన్నారు. ప్రజాపాలనలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హులైన లబ్ధి దారులను గుర్తించి ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేయటానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నాడని, ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో మంచాల మండల తహశీల్దార్, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై .. అవగాహన కలిగి ఉండాలి

**-విద్యార్థులతో భారీ ర్యాలీ -వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి -యాచారం ఎస్సై మధు**

యాచారం సూర్య న్యూస్ (జనవరి 22):

. ప్రయాణం సమయంలో రోడ్డు భద్రత పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని యాచారం ఎస్సై మధు అన్నారు. బుధవారం యాచారం ప్రభుత్వ పాఠశాల నుండి యాచారం బస్టాండ్ వరకు 350 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతివేగం హానికరమని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనా దారుడు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. హెల్మెట్ రోడ్డుమీద జరిగే ప్రమాదాలకు ప్రాణానికి అండగా నిలుస్తుంది అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల చాలామంది ప్రమాదానికి గురవుతున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండురంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింహ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా పాలనలో ప్రజలందరికీ

# సంక్షేమ పథకాలు

తుర్కయంజాల్ జనవరి 22(సూర్య టుడే ): ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్ అన్నారు బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ వార్డు కార్యాలయంలో వార్డు సభకు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా, అర్హులైన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ప్రతి అందజేస్తామన్నారు. కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి,బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమర్ ఖాన్ దయరా లో.... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, దరఖాస్తు చేసుకొని వారు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు. ఉమర్ ఖాన్ దయారా లో వార్డు సభ నిర్వహించారు.బిజెపి కౌన్సిలర్ ఫ్లో లీడర్ శ్రీలత అనిత , గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

తుర్కయంజాల్ లో... మున్సిపాలిటీ నిర్వహిస్తున్న వార్డు సభలో పథకాలు రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ అన్నారు. తుర్కయంజాల్ లో నిర్వహించిన వార్డు సభలో కౌన్సిలర్లు పుల్లగుర్రం కీర్తన విజయానంద రెడ్డి, గుండా భాగ్యమా ధనరాజ్, మేతరి అనురాధ దర్శన్ లు మాట్లాడుతూ ప్రజలెవరు కూడా తమకు ప్రభుత్వ పథకం రాలేదని ఆందొ "ళన చెంద వద్దని ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయనివారు భరోసా కలిపిం చారు. ఇంజనీరింగ్ ఏఈ. చంద్రశేఖర్ రెడ్డి.నాయకులు బచ్చిగల్ల రమేష్ ,చెక్క బాల నరసింహ, మేదర్ శంకర్, గుండ్ల అర్జున్, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.కమ్మ గూడలో... కమ్మగూడ వార్డు కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభలో ఆర్.ఓ.శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వైజాగ్, తిరుపతి నగరాల్లో డాటా సెంటర్లు

**కమర్షియల్ సెంటర్ల ఏర్పాటుకు అనుకూలం**

**పారిశ్రామిక క్లస్టర్లలో మౌలిక సదుపాయాలకు కృషి**

**టెమాసెక్ హోల్డింగ్స్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో లోకేశ్ చర్చలు**

దావోస్,జనవరి22( సూర్య న్యూస్ టుడే : దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ వరుసగా వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు.. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు.. పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరిస్తూ.. పెట్టుబడులతో రండి అని ఆహ్వానిస్తున్నారు.. తాజాగా, టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్ట్రాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో సమావేశం అయ్యారు. శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.. విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు, పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ, తిరుపతిలో సెమాటెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు, డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో ఆర్ఇఐటి మోడల్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయమన్నారు.. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని లోకేష్ కోరారు.. అనుబంధ సంస్థ సెంబ్ కార్ఫ్ తో కలసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టమని మంత్రి లోకేష్ ఆహ్వానించారు.. విశాఖ, తిరుపతిలో సెమా టెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించమని కోరారు.. ఏపీలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయని.. పవర్ ట్రాన్స్ మిషన్ ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని కోరారు.. ఇక, రాబోయే మూడేళ్లలో భారత ÷నాన్షియయల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నామన్నారు టెమాసిక్ హోల్డింగ్ హెడ్ లాంబా.. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నాం అన్నారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు..పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్లు రవి లాంబా వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ కారణంగా కాంగ్రెస్ సెంటర్‌లో భేటీకి మంత్రి లోకేశ్ కాలినడకన వెళ్లారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నవీన ఆవిష్కరణలు జరగాలని మంత్రి లోకేశ్ అన్నారు. దావోస్‌లో విద్యారంగ గవర్నర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఏఐ శిక్షణకు మద్దతు, శిక్షణ పొందిన వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 3 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 2024-25 మధ్యంతర బ్జడెట్‌లో రూ. 255 కోట్లు కేటాయించాం. పోటీతత్వాన్ని పెంచేందుకు స్టెమ్ , ఏఐ విద్యపై దృష్టి సారించాం. 2047 నాటికి 95 శాతం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృత ఉపాధి కల్పన, సౌకర్యవంతమైన వర్క్‌ఫోర్స్ మోడల్‌తో నిరంతర అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని గ్లోబల్ టాలెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం' అని లోకేశ్ వివరించారు.

# మక్తల్ లో ప్రభుత్వ పారామెడికల్ మరియు నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి.

**- ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ.**

మక్తల్, జనవరి 22.సూర్య న్యూస్ టుడే మక్తల్ నియోజకవర్గ కేంద్ర పర్యటనకు విచ్చేసిన తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ గారికి మక్తల్ ఏబీవీపీ సభ్యులు కలిసి మక్తల్ లో పారామెడికల్ కళాశాల మరియు నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి వంశీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా, విద్యా వైద్యం, ఉద్యోగ పరంగా అన్ని విషయాల్లో వెనుకబడ్డ జిల్లాగా , వలస జిల్లాగా ఉమ్మడి పాలమూరు కానీ, నూతన నారాయణపేట జిల్లా కానీ అభివృద్ధికి నోచుకోలేదని అందులో మక్తల్ నియోజకవర్గం సరిహద్దు నియోజకవర్గం కావడంతో అన్ని రకాలుగా మరింత వెనకబడి ఉన్నదని తెలిపారు. నియోజకవర్గం అయినప్పటికీ కనీసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేని సందర్భంలో గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి మక్తల్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఐతే ఇప్పటికీ ఆ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం కానీ డెవలప్మెంట్ కోసం బడ్జెట్ కానీ కేటాయించకపోవడం భాదాకరమని ఆ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించేలా చొరవ తీసుకోవాలని అన్నారు.

అయితే ప్రధానంగామక్తల్ మండల పరిసర గ్రామాల కుటుంబాలు అన్నీ కూడా ఆర్థిక వెనుకబాటు తనం వలన తమ పిల్లల చదువులను మధ్యలోనే ఆపివేయిస్తున్నారు. కనీసం వృత్తి విద్యాకోర్సు చదివి త్వరగా జీవితాల్లో స్థిరపడాలనే ఆలోచన ఉన్నప్పటికీ మక్తల్ కేంద్రంలో కానీ పరిధిలో కానీ ప్రభుత్వ నర్సింగ్ కాలేజి కానీ, కానీ పారామెడికల్ కాలేజి కానీ లేకపోవడం, ప్రైవేటు కళాశాలల ఫీజు కట్టే స్థోమత లేకపోవడంతో చదువు మధ్యలోనే ఆపివేయవడం జరుగుతున్నదని తద్వారా బాలికలకు మధ్యలోనే వివాహం చేయడం,బాలురులో ఉద్యోగవకశాల పట్ల నిరాసక్తత ఏర్పడుతున్నదని కావున మక్తల్ మండల , పరిసర మండల గ్రామాల వారికీ అందుబాటులో



ఉన్న మక్తల్ కేంద్రంగా ప్రభుత్వ పారామెడికల్ మరియు నర్సింగ్ కళాశాలను మంజరు చేయలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మక్తల్ శాఖ తరపున కోరుతున్నామని ఈ విషయంలో వీలైనంత త్వరలో పారమెడికల్, నర్సింగ్ కళాశాలలను మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ, వినయ్, అరవింద్, సందీప్ పాల్గొన్నారు.

# ఆకాశంలో అద్భుతం

## -ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు

న్యూఢిల్లీ,జనవరి22( సూర్య న్యూస్ టుడే :ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోల దృశ్యం ఆవిష్కృతమైంది. సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చిన శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరికరాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు. ఈ ఖగోళ దృశ్యం మంగళవారం రాత్రి ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయం అయిన 45 నిమిషాల తర్వాత ఈ అద్భుతం కనిపించింది. ఈ కలయిక దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. కొన్ని వారాల పాటు ఈ అరుదైన గ్రహాల అమరిక కనిపించనుంది. రోజూ చీకటి పడిన తర్వాత నైరుతి దిక్కున శుక్రుడు, శని గ్రహాలను రెండు గంటల పాటు చూడొచ్చని, బృహస్పతి ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది, తూర్పున అంగారక గ్రహం కనిపిస్తుందని నాసా తెలిపింది. భారత్‌లో ప్రతి నగరం నుంచి ఈ గ్రహాల కవాతును చూసే అవకాశం ఉంటుంది. ఇలాంటి దృశ్యం ఫిబ్రవరి 28వ తేదీన మరోసారి సాక్షాత్కారం కానుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆకాశంలో ఆరు నుంచి ఏడు గ్రహాలు ఒకే వరుసలో రావడం చాలా అరుదుగా జరిగే సంఘటన.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా సూర్య న్యూస్ టుడేజనవరి 22 అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంద జేయడమే ప్రభుత్వ లక్ష్యమని ,సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిదిలో మద్గుల్ చిట్టెం పల్లి 8 వ వార్డు నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభ లో కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న వార్డు సభలలో చదివి వినిపించిన జాబితాలో మీ పేర్లు లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని, వార్డ్ సభ లో ప్రదర్శన లో ఉంచిన జాబితా లో పేర్లు లను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాసు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టరు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేసారు.మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీ లలో భాగంగా అర్హత



కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాలు అందుతాయని అన్నారు. జాబితా లో పేర్లు లేనివారు నిరాశ పడకుండా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,వార్డు ప్రజలు, సంబంధిత అ దికరులు తదితరులు ఉన్నారు

# పల్లెర్లలో ప్రజాపాలన గ్రామసభ

**అర్హులైన వారికి పథకాలు వస్తాయి:ప్రత్యేక అధికారి రాజారాం**

ఆత్మకూర్(ఎం) జనవరి 22( సూర్య న్యూస్ టుడే

పల్లెర్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ప్రత్యేక అధికారి రాజారాం ఎంపీవో లోకేశ్వర్ రెడ్డితో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాజారాం మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ భూమి లేని నిరుపేదలందరికీ సంవత్సరానికి 12,000 వేల రూపాయలు ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా ఈ పథకాలు అన్ని అర్హులైన వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ఇల్లులు ఇవ్వలేదు రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోరే పార్టీ ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వస్తాయి ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వాళ్ళు ఉంటే ప్రజాపాలన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోగలరు.అని అన్నారు భారీగా ప్రజలు పాల్గొని తమకు రావాల్సిన పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సరిత,పంచాయతీ కార్యదర్శి నరేష్,కారోబార్ స్వామి,మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి,అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆశవర్కర్లు,మాజీ వార్డ్ మెంబర్లు,అఖిల పక్ష నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రంజీ మ్యాచ్‌లో రోహిత్ చెలరేగుతాడు

## ముంబై ఇండియన్స్ కెప్టెన్ అజింక్య రహానే





పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు వెటరన్ బ్యాటర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ అజింక్య రహానే అండగా నిలిచాడు. జమ్ముకశ్మీర్‌తో జరిగే రంజీ మ్యాచ్‌లో రోహిత్ రాణిస్తాడని, ఫామ్ అందుకుంటాడని తెలిపాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. 5 ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్‌ను టీమిండియా 1-3తో కోల్పోయింది. ఈ ఘోర పరాజయం నేపథ్యంలో బీసీసీఐ.. ఆటగాళ్లకు 10 కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. అందుబాటులో ఉండే టీమిండియా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే రూల్ పెట్టింది. దాంతో రోహిత్ శర్మ రంజీ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ముంబై తరఫున జమ్ముకశ్మీర్‌తో గురువారం నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. 10 ఏళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడనున్నాడు. 2015లో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ చివరిసారిగా ఆడాడు. జమ్ముకశ్మీర్‌తో మ్యాచ్ నేపథ్యంలో ముంబై కెప్టెన్ అజింక్యా రహానే బుధవారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు. 'రోహిత్ శర్మ పరుగుల ఆకలితో పాటు బాగా రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒక్కసారి ఫామ్ అందుకుంటే అతను చెలరేగుతాడు. ప్రాక్టీస్ సెషన్స్‌లో రోహిత్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. పేలవ ఫామ్ అనేది ప్రతీ ఆటగాడి జీవితంలో సాధారణ విషయమే. అయితే రోహిత్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అతని వ్యక్తిత్వం అలానే ఉంటుంది. అతని వ్యవహార శైలి కూడా చాలా కూల్‌గా ఉంటుంది. తన ఆట గురించి అతనికి బాగా తెలుసు. కాబట్టి ఎవరూ అతనికి బ్యాటింగ్ ఎలా చేయాలో చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి టచ్‌లోకి వస్తే పరుగుల మోత మోగిస్తాడు. అతను ఏ మాత్రం మారలేదు.'అని రహానే చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ రీఎంట్రీతో ఈ రంజీ మ్యాచ్‌కు విపరీతమైన క్రేజీ ఏర్పడింది. ఈ మ్యాచ్ జరిగే మైదానంలో ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. సీట్ల సంఖ్యను కూడా పెంచారు.

.........




# కపిల్ దేవ్ రికార్డ్‌పై కన్నేసిన షమీ!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీని అరుదైన ఘనత ఊరిస్తోంది. గాయంతో గత 15 నెలలుగా ఆటకు దూరంగా ఉన్న షమీ.. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మరికాసేపట్లో(బుధవారం) ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో షమీ 2 వికెట్లు పడగొడితే అంతర్జాతీయ క్రికెట్‌లో 450 వికెట్ల మైలురాయి అందుకోనున్నాడు. ఈ ఘనత సాధించిన నాలుగో పేసర్ కపిల్ దేవ్ సరసన షమీ నిలవనున్నాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్(687), జహీర్ ఖాన్(597), జవగల్ శ్రీనాథ్(551) మహమ్మద్ షమీ కన్నా ముందున్నారు. ఓవరాల్‌గా అనిల్ కుంబ్లే 401 మ్యాచ్‌ల్లో 953 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా.. రవిచంద్రన్ అశ్విన్ 287 మ్యాచ్‌ల్లో 765 వికెట్లతో రెండో స్థానంలో నిలిచాడు. హర్భజన్ సింగ్ 365 మ్యాచ్‌ల్లో 707 వికెట్లు, కపిల్ దేవ్ 356 మ్యాచ్‌ల్లో 687 వికెట్లు, రవీంద్ర జడేజా 351 మ్యాచ్‌ల్లో 597 వికెట్లు, జహీర్ ఖాన్ 351 మ్యాచ్‌ల్లో 597 వికెట్లతో, జవగళ్ శ్రీనాథ్ 296 మ్యాచ్‌ల్లో 551 వికెట్లు తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన మహమ్మద్ షమీ 4.12 ఎకానమీతో 448 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20లో రెండు వికెట్లు తీస్తే షమీ 450 వికెట్ల మైలురాయిని అందుకోనున్నాడు. చీలమండ, మోకాలి గాయాలతో షమీ గత 15 నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో చివరిసారిగా అతను టీమిండియా తరఫున ఆడాడు. గాయం నుంచి కోలుకోవడానికి చాలా కష్టపడ్డానని షమీ తెలిపాడు. "బౌలింగ్ చేయడం, కారు డ్రైవింగ్ చేయడం లేదా గాలి పటం ఎగరేయడం.. ఏదైనా సరే చేయాలంటే ముందు మానసికంగా బలంగా ఉండాలి. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి. అప్పుడే మనం ఏ పైనా చేయగలం. పరుగులు చేస్తూ, వికెట్లు తీసే సమయంలో ప్రతిఒక్కరూ మన చుట్టే ఉంటారు. కానీ అసలైన పరీక్ష అది కాదు. కష్ట సమయాల్లో మనతో ఎవరు ఉంటారనేది తెలుసుకోగలగాలి. దాదాపు ఏడాది కాలం పాటు నేను అదే చూశా. చాలా కష్టపడ్డాను. భయంగానే పరిగెత్తాను. ఇప్పుడు ఆ స్టేజ్ దాటేశాను. కఠినంగా శ్రమిస్తేనే.. ఫలితాలు గొప్పగా ఉంటాయి." అని షమీ అన్నాడు.



# ర్యాంకింగ్స్‌లో బుమ్రా హవా

### అగ్రస్థానంలో టీమిండియా స్టార్ పేసర్

### ఐసీసీ తాజాగా ర్యాంకింగ్స్ ను విడుదల

ఐసీసీ తాజాగా ర్యాంకింగ్స్ ను విడుదల చేసింది. ఇందులో టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన హవాను కొనసాగించాడు. 908 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. రీసెంట్ గా జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బుమ్రా.. ఆ సమయంలోనే 907 పాయింట్లతో టాప్ లో నిలిచాడు. ఆ సిరీస్ లో 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గానూ నిలిచాడు. ఇప్పుడు మరో పాయింట్ మెరుగుపరుచుకుని.. కెరీర్ బెస్ట్ పాయింట్స్ మార్క్ ను టచ్ చేశాడు. బుమ్రా తర్వాతి స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్(841), సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ(837) ఉన్నారు. ఇక పాకిస్థాన్ నోమన్ అలీ.. వెస్టిండీస్ పై తొలి టెస్ట్ లో ఆరు వికెట్ల ప్రదర్శన చేసి 761 పాయింట్లతో టాప్10లోకి దూసుకెళ్లాడు. ఆల్ రౌండ్ ర్యాంకింగ్స్ లో జడేజా కూడా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. 400 పాయింట్లతో టాప్ లో నిలిచాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అతడు నామమాత్రంగా ఆడాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన జడేజా .. 27 యావరేజ్ తో 135 పరుగులు సాధించాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా మార్కో జాన్సన్ (294), బంగ్లాదేశ్ మెహీ్ద హసన్(263) ఉన్నారు. ఇక బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో రోహిత్ శర్మ ఒక స్థానం దిగజారి కిందకు పడిపోయాడు.?43వ ర్యాంక్‌లో నిలిచాడు. హిట్ మ్యాన్ ఆస్ట్రేలియా సిరీస్ లో తీవ్రంగా నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు.



# చాహల్‌ను ఎందుకు పక్కన పెట్టారు?

### భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆగ్రహం

భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా బీసీసీఐ మేనేజ్?మెంట్?పై గంభీరమైన ఆరోపణలు చేశాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో మిస్టరీ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌కు చోటు దక్కకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గతంలో అతడు మంచి ప్రదర్శనే చేసినా మేనేజ్?మెంట్ చాహల్?ను ఎందుకు పక్కన పెట్టిందో అర్థం అవ్వడం లేదని పేర్కొన్నాడు. బీసీసీఐ అతడి కెరీర్?ను క్లోజ్ చేసిందని అన్నాడు. ఈ మేరకు ఆకాశ్ తన యూట్యూబ్ ఛానెల్?లో తాజాగా వ్యాఖ్యానించాడు. 'యుజ్వేంద్ర చాహల్ కెరీర్ దాదాపు ముగిసిపోయింది. బీసీసీఐ అతడి ఫైల్‌ను క్లోజ్ చేసింది. అయితే ఇలా ఎందుకు జరిగిందనేది అర్థం చేసుకోవడం కూడా కష్టమే. 2023 జనవరిలో చాహల్? ఆఖరిసారిగా వన్డే మ్యాచ్ ఆడాడు. అప్పుడు అతడి గణాంకాలు ఆకట్టుకునేలాగే ఉన్నాయి. నిలకడగా వికెట్లు తీస్తూనే ఉన్నాడు. అయినా జట్టు నుంచి తప్పించారు. అతడు టీమ్?కు దూరమై ఇప్పటికి దాదాపు రెండేళ్లవుతోంది. కానీ, అప్పట్నుంచి అతడికి అవకాశాలు మాత్రం ఇవ్వలేదు' అని ఆకాశ్ పేర్కొన్నాడు. కాగా, 2016లో చాహల్ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 72 వన్డేల్లో 121, టీ20ల్లో 96 వికెట్లు పడగొట్టాడు. 2025 ఐపీఎల్? మెగా వేలంలో మాత్రం చాహల్ భారీ ధరకు అమ్ముడయ్యాడు. ఈ లెగ్ స్పిన్నర్?ను పంజాబ్ కింగ్స్? రూ.18 కోట్ల భారీ మొత్తానికి వేలంలో దక్కించుకుంది. 2013లో ఐపీఎల్?లోకి ఎంట్రీ ఇచ్చిన చాహల్ ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెండర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 160 మ్యాచ్?ల్లో చాహల్ 205 వికెట్లు పడగొట్టాడు.




# విదేశాల్లో ప్లేయర్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఎంతో అవసరం


## ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్

గత మ్యాచ్‌ల ఫలితాల దృష్టిలో ఉంచుకుని టీమ్‌ఇండియాను మెరుగుపరిచేందుకు బీసీసీఐ తాజాగా నయా రూల్స్?ను తీసుకొచ్చింది. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వాటిని త్వరలోనే అమలు చేసేందుకు సిద్ధమైంది. 10 పాయింట్లతో కూడిన రూల్స్ పట్టికను సెంట్రల్ కాంట్రాక్టు ప్లేయర్లకు బీసీసీఐ పంపించింది. వాటిని బ్రేక్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. ప్రతి ఒక్క ఆటగాడు దేశవాళీ క్రికెట్లో తప్పనిసరిగా ఆడటం ఈ కొత్త రూల్స్‌లో మెయిన్?ది కాగా, విదేశాల్లో పర్యటనల సమయంలో క్రికెటర్ల వెంట ఫ్యామిలీ మెంబర్స్ రావడంపై లిమిట్స్ పెట్టడం మరో రూల్?. లాంగ్ టూర్?లో వైఫ్, పిల్లలు రెండు వారాలు మాత్రమే ఉండొచ్చుని, చిన్న సిరీస్?లో మాత్రం కేవలం వారం రోజులు మాత్రమే వారు ఉండేందుకు పర్మిషన్ ఉంటుంది. అయితే కుటుంబ సభ్యుల ప్రయాణం గురించి సెక్రటరీతో మాట్లాడాలని, ప్లేయర్లు తనను అడుగుతున్నారంటూ కెప్టెన్ రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ప్రకటన సందర్భంగా అన్నాడు. ఇక ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జనవరి 22న ఈడెన్ గార్డెన్స్ (కోల్‌కతా)లో తొలి మ్యాచ్ జరగనుంది. ఈ క్రమెలో టీ20, వన్డే సిరీస్ కోసం భారత్?కు వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ బీసీసీఐ తీసుకొచ్చిన కొత్త రూల్స్?పై స్పందించాడు. అంతర్జాతీయ పర్యటనల సమయంలో ప్లేయర్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఉండటం ఎంతో ఇంపార్టెంట్? అని పేర్కొన్నాడు. "ఇది (క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యులు రావడం) ఎంతో ముఖ్యమైన విషయమని నేను భావిస్తున్నాను. మనం ఇప్పుడు మోడ్రన్? వరల్డ్?లో జీవిస్తున్నాం. విదేశీ పర్యటనల్లో క్రికెటర్లు తమ ఫ్యామిలీలతో కలిసి ట్రావెల్? చేస్తే బాగుంటుంది. ఫ్యామిలీతో కలిసి ఆ సమయాన్ని మనం ఆస్వాదించాలి. ఎందుకంటే ఎన్నో సార్లు ప్లేయర్లు తీరిక లేని షెడ్యూల్‌తో ఎక్కువ కాలం ఇంటికి దూరంగా ఉంటారు. ఇది (కుటుంబ సభ్యులు వెంట రావడం) అనేది క్రికెట్‌పై ఎక్కువ ఎఫెక్ట్ చూపిస్తుందని నేనైతే అస్సలు అనుకోను. దీని గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు. నా అభిప్రాయం ప్రకారం ప్లేయర్లు ఇంటికి దూరంగా ఉన్నామనే ఫీలింగ్ కలగకుండా ఉండాలంటే వారి వెంట ఫ్యామిలీ రావటం చాలా ముఖ్యం. ఇది వారిని ఎమోషనల్‌గా, మానసికంగా బలంగా ఉంచుతుందని నా భావన" అని బట్లర్ పేర్కొన్నాడు.



# వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# తండేల్ రాజుకు పుష్పరాజ్ ఫుల్ సపోర్ట్..!

ఫిబ్రవరి 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోంది. ఫిబ్రవరి 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన రెండు పాటలు హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 24న 'హైలెస్సో హైలెస్సా' అనే థర్డ్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. 'తండేల్' చిత్రాన్ని అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. దాదాపు 90 కోట్లు ఖర్చు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇది నాగచైతన్య కెరీర్ లోనే హయ్యస్ట్ బడ్జెట్ సినిమా. అద్భుతంగా వచ్చిందని ఇన్సైడ్ టాక్. ఈసారి అభిమానులు కాలర్ ఎగరాస్తారని నిర్మాతలు ధీమాగా చెబుతున్నారు. అక్కినేని ఫ్యాన్స్ కు తోడుగా ఇప్పుడు ఐకాన్ స్టార్ ఆర్మీ కూడా ఈ సినిమాకి డ్యూటీ చెయ్యడానికి రెడీ అయ్యాయి. అల్లు కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అల్లు అర్జున్ అభిమానులు 'తండేల్' పై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. అక్కినేని అభిమానులు ఎంతగా ఈ చిత్రాన్ని ప్రమోట్ చేస్తున్నారో.. బన్నీ ఫ్యాన్స్ కూడా అదే స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. మొన్నటి వరకూ 'పుష్ప 2' పోస్టులతో సోషల్ మీడియాని హోరెత్తించిన అల్లు ఆర్మీ.. ఇప్పుడు నాగచైతన్య సినిమాకి తమవంతు సపోర్ట్ చేస్తున్నారు. వీలైనంత త్వరగా ట్రైలర్ రిలీజ్ చేసి, ప్రమోషన్స్ స్పీడ్ పెంచాలని మేకర్స్ కు రిక్వెస్టులు పెడుతున్నారు. తండేల్ రాజ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ కు పుష్పరాజ్ ను తీసుకురావాలని సూచిస్తున్నారు. 'తండేల్' సినిమాతో చైతూని 100 కోట్ల క్లబ్ లో కూర్చోబెడతానని బన్నీ వాసు పేర్కొన్నారు. చైతన్య సైతం ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. మత్స్యకారుడిగా కనిపించడానికి తనని తాను మార్చుకున్న తీరుకి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ సినిమాతో కచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టాలని చైతూ గట్టిగా ఫిక్స్ అయ్యారు. ఈ నేపథ్యంలో అక్కినేని అభిమానులతో పాటుగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ మద్దతు కూడా తోడవ్వడం కలిసొచ్చే అంశం. చైతన్యపై అందరికీ మంచి అభిప్రాయం ఉంటుంది కనుక, మిగతా ఫ్యాన్‌డమ్స్ కూడా ఈ చిత్రానికి సపోర్ట్ చేసే ఛాన్స్ ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని డి. మచ్చిలేశం గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో రాజు, బుజ్జి తల్లి మధ్య అద్భుతమైన ప్రేమకథను ఆవిష్కరిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి శ్యామ్ దత్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. వాలెంటైన్స్ వీక్ లో తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చెయ్యాలని చూస్తున్నారు. బాక్సాఫీస్ దగ్గర పెద్దగా పోటీ కూడా లేదు కాబట్టి, భారీ ఓపెనింగ్స్ వచ్చే అవకాశం ఉంది. చూద్దాం.. బాక్సాఫీస్ వద్ద తండేల్ రాజు తాండవం ఎలా ఉంటుందో..!



# తెలుగమ్మాయికి ఊహించని విజయం!

టాలీవుడ్‌లో మాదిరిగానే కోలీవుడ్‌లోనూ పొంగల్ కానుకగా పలు సినిమాలు వచ్చాయి. అందులో ఒకటి విశాల్ హీరోగా నటించిన 'మదగజరాజా'. ఈ సినిమా దాదాపు 12 ఏళ్ల క్రితం పూర్తి అయ్యింది. తెలుగు అమ్మాయి అంజలి కోలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి అక్కడ స్టార్‌డం దక్కించుకుని, పలువురు స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కోలీవుడ్‌లో మంచి పేరు వచ్చిన తర్వాత టాలీవుడ్‌లో అంజలి ఎంట్రీ ఇచ్చింది. తెలుగు అమ్మాయి అనే ట్యాగ్ ఉండటం వల్ల టాలీవుడ్‌లో అంజలికి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. వచ్చినా కొన్ని లేడీ ఓరియెంటెడ్ సినిమాలు, కొన్ని ప్రాముఖ్యత లేని సినిమా ఆఫర్లు దక్కాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో టాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు ఆ తర్వాత అదే జోరును కొనసాగించలేక పోయింది. అయితే టాలీవుడ్‌లో క్రమం తప్పకుండా సినిమాలు మాత్రం చేస్తూనే ఉంది. తాజాగా సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమాలో అంజలి కీలక పాత్రలో నటించింది. రామ్ చరణ్ పోషించిన అప్పన్న పాత్రకి జోడీగా నటించడంతో పాటు, రామ్ చరణ్ పోషించిన మరోపాత్రకు తల్లిగా నటించింది. వృద్ధురాలి పాత్రలో అంజలి ఆకట్టుకుంది. అయితే సినిమా తీవ్రంగా నిరాశ పరచడంతో ఆమె కష్టం అంతా వృదా అయ్యింది. గేమ్ ఛేంజర్ సినిమాతో టాలీవుడ్‌లో మరికొన్నాళ్లు బిజీగా ఉండాలని ఆశ పడ్డ అంజలికి నిరాశ మిగిలింది. కానీ ఇదే సమయంలో ఆమె నటించిన కోలీవుడ్ మూవీ మదగజరాజా సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుని అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. టాలీవుడ్‌లో మాదిరిగానే కోలీవుడ్‌లోనూ పొంగల్ కానుకగా పలు సినిమాలు వచ్చాయి. అందులో ఒకటి విశాల్ హీరోగా నటించిన 'మదగజరాజా'. ఈ సినిమా దాదాపు 12 ఏళ్ల క్రితం పూర్తి అయ్యింది. కానీ కొన్ని కారణాల వల్ల సినిమా విడుదల ఆగిపోయింది. ఎట్టకేలకు సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. విశాల్ సినిమా ప్రమోషన్‌లో చాలా బలహీనంగా కనిపించడం, ఇతరత్ర విషయాల కారణంగా అందరి దృష్టిని ఈ సినిమా ఆకట్టుకుంది. విడుదలకు ముందు మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా విడుదల తర్వాత పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. మదగజరాజా సినిమా ప్రమోషన్ సమయంలో అంజలి పెద్దగా పట్టించుకోలేదు. మరో హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ సైతం పెద్దగా ఆసక్తి చూపించలేదు. విశాల్ మాత్రమే ఈవెంట్‌కి హాజరు అయ్యి తన మద్దతు తెలిపాడు. సినిమా విడుదలై తక్కువ సమయంలోనే ఏకంగా రూ.40 కోట్ల వసూళ్లు రాబట్టింది. దాంతో సినిమాకు మరింతగా పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్ నిర్వహించారు. సినిమా విడుదల తర్వాత అంజలి సైతం చిత్ర యూనిట్ సభ్యులను కలిసింది. తనవంతు ప్రమోషన్స్‌లో పాల్గొంది. మొత్తానికి ఆశ పడ్డ గేమ్ ఛేంజర్ నిరాశ పరచినా ఊహించకుండానే మదగజరాజా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంజలికి మంచి పేరునూ తెచ్చి పెట్టింది



# ఓటీటీ వల్లనే సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి

## -: అక్షయ్‌కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.

# తమిళ యాక్టర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉండరు

## -నేనిక్కడ పనిచేయకపోవచ్చు : గౌతమ్ వాసుదేవ్ మీనన్

తెలుగు, తమిళం, మలయాళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని సెలబ్రిటీ గౌతమ్ వాసుదేవ్ మీనన్. యాక్టర్‌గా, స్క్రీన్ రైటర్‌గా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మలయాళ చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. మమ్ముట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ జనవరి 23న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు గౌతమ్ మీనన్. నిజం చెప్పాలంటే సినిమాలకు భారీ బడ్జెట్ అవసరం లేదు. మంచి కంటెంట్ అనేది పరిగణలోకి వస్తుంది. రూ.100 కోట్ల సినిమాలు తెరకెక్కించేందుకు బదులు రూ.10 కోట్ల బడ్జెట్‌తో పది సినిమాలు నిర్మించడంపై ఫోకస్ పెట్టాలన్నాడు. చాలా మంది తమిళ యాక్టర్లు స్క్రిప్ట్‌తో సంబంధం లేకుండా హై బడ్జెట్ సినిమాలపై పనిచేసేందుకు ఇష్టపడుతుంటారన్నాడు గౌతమ్ మీనన్. నాకొక అవకాశం ఇస్తే.. కథలతో మొదలు.. ప్రతీ విషయాన్ని మాలీవుడ్‌కు తీసుకొస్తా. ఆ కథల్లో సగానికిపైగా సినిమాలు తమిళంలో తెరకెక్కించబడవు. ఒక సినిమా మలయాళంలో సక్సెస్ అయితే దాన్ని కోలీవుడ్‌లో రీమేక్ చేస్తారు. కానీ తమిళ యాక్టర్లు మాత్రం అలాంటి ఒరిజినల్ స్క్రిప్ట్‌ను చేసేందుకు ఎప్పుడూ ఒకే చెప్పరు. ఈ ప్రకటన తర్వాత నేను తమిళ సినిమాల్లో పనిచేయలేకపోవచ్చుంటూ కోలీవుడ్‌లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పుకొచ్చాడు గౌతమ్ మీనన్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com